# రాజు-పేద

కొటూరు రవీంద్ర-
త్రివిక్రమ్



మనదేశం చాలా గొప్పది.

ఇక్కడ పురాణాలూ, వేదవేదాంగాలు, భగవద్గీత ఉద్భవించాయి. పతివ్రతలు (అనసూయ, అరుంధతి, సావిత్రి వగైరాలు,) వేశ్యామణులు (రంభ, ఊర్వశి, మేనకలు,) ఉన్నారు.

నాలుగు యుగాలున్నాయి.

కలియుగం అన్నది చివరిది.

అందులో ఇది ఆఖరుపాదం. అటువైపు జనమంగళం- అంటే;

జలప్రళయం 'జనగణమన' పాడేస్తుంది!

ఇలాంటి 'జనగణమన'ల విషయం గురించి తెల్సినవాడూ, తెలియ చెప్పగలవాడు ఒకడున్నాడు.

ఆ ఒకడి పేరు శాయి.

పూర్తిపేరు వటపత్రశాయి.

ప్రపంచానికి 'శాయి' గానే పరిచయం. (మీకు, నాకు నచ్చకపోయినా అతని పేరదే!)

ఈ శాయికి ఒక భార్య ఉంది.

భార్య రూపవతి అయితే శత్రువు కాబట్టి, ఆవిడ మిత్రురాలే! కలమిందేను.

శాయిని 'మహాకవి'గా లోకం గుర్తించి, ఒక వార్షికమైంది. ఉత్సవం కూడా జరిగింది.

ఉత్సవం కనులపండువగా జరిపించిన మనిషి పేరు జగన్నాథం.

జగన్నాథానికి 'యమాతారాజ భానసలగం' అంటే-"తిట్టబోకు గురూ" అనాలనిపిస్తుంది. ఐనా, కవిత్వాన్ని భరిస్తాడు.

'య, ర'లు ఇరుగుపొరుగులే కాబట్టి 'యతి'లో పొరుగు స్నేహం పాటిస్తాడు. 'ప్రాసక్రీడల' కూడా అనువర్తింప జేస్తాడు,

జగన్నాథానికి ఉన్న అర్హతలు రెండు.

ఒక్కొటీ వెయ్యి మెగాటన్నుల శక్తిగలవే.

అందం, ఐశ్వర్యం!

అర్హతలను మించి ఉన్నవి కూడా ఉటంకించాలంటే చాట భారతం కాక తప్పదు.

జగన్నాథంకి గులాంబీలంటే మక్కువ.

ముళ్ళభయం ఏనాడూ లేదు.

చెఱుకుగడలన్నా అంతే ఇష్టం.

పళ్లూడగొట్టుకోవాల్సిన ఖర్మం అసలే లేదు!

అర్థం చేసుకుంటే ఇందులో జగన్నాథం గుణచిత్రం 'బాక్స్'లో అందంగా అగుపిస్తుంది.

'శాయి' కవి.

కలియుగంలో 'కవిగాంచనిచో రవిగాంచును' అన్చెప్పుకోవటం అవసరార్థం. తప్పదు.

శాయి లేకపోయినా, జగన్నాథం 'ఇంపాలా' కారు ఇంపుగా ఆ ఇంటి ముందు ఆగుతుంది.

జగన్నాథం చలువవల్లనే శాయి 'మహాకవి' ఐనాడు.

అతని పుస్తకాలకు ప్రత్యేకమయిన బీరువాలు, అరలు ఏర్పరిచి, 'ష' కేసుల్లో ఆకర్షణగా అమర్చారు అమ్మకం దార్లు.

అవి విరివిగా అమ్ముడవుతున్నాయి కూడాను.

ఇవన్నీ జగన్నాథం శక్తి సామర్థ్యాలకి తార్కాణమని 'శాయి'కి బాగా తెలుసు.

జగన్నాథం కేవలం ఆ భోజరాజుకి అపరావతారమని భార్య 'అపర్ణ'ముందు అనని రోజు సూర్యుడుదయించి, అస్తమించడు.

"చాల్లెండి! ఆయన భోజరాజు. మీరు కాళిదాసూను" అనేది అపర్ణ, ప్రశంసను శ్రుతిమించినపుడు.

"భోజరాజు నిజంగా రాజే" అనుకునేది మనసులో.

శాయి క్కా మనసులోని మాటఎన్నడెగా వినిపించలేదు.

ఆ ఇంటికి డిజైను వేయించింది జగన్నాథం.

ఆ ఇంటిముందు 'పోర్టికో,' అందుమొక్కలు, గోడలమీద ఖరీదైన తైలవర్ణ చిత్రాలు, 'బెడ్ రూమ్' ప్రత్యేకతలు, 'కిచెన్'లోని ఆధునిక సౌకర్యాలు— అవన్నీ జగన్నాథం పుణ్యాలే.

తూర్పు ముఖం ఉన్న ఇల్లు కాబట్టి సూర్యుడి సుప్రభాతం, పడమరకి వాలగానే 'శుభరాత్రి' సందేశాలు అక్కడ మామూలు.

సుప్రభాతం, శుభరాత్రిల మధ్య 'శాయి' ఇంటికొచ్చేది ఒక్కమాటే. అదికూడ 'లంచ్'.

ఆ వేళలో జగన్నాథాన్ని చూసి అపార్థం చేసుకునే తత్వానికి శాయి చాలా దూరం.

ఆనందిస్తాడు.

సాదర సత్కారాలు చేస్తాడు.

జగన్నాథం దగ్గర 'అక్షయతుణీరం' లోని అమ్ముల్లా 'ఆహా, ఓహో, శభాష్' శస్త్రాలు అనంతం.

వాటిప్రభావం శాయి కవిహృదయం మీద అద్భుతం, అపూర్వం.

ఈ మధ్య నే పురాతన గ్రంథాల తాళప్రతులను సేకరించి, శాయి 'రీడింగ్ రూమ్' అందాలకు విలువను రెట్టింపు చేస్తున్నాడు జగన్నాథం.

శాయికి ఎప్పుడు చూసినా జగన్నాథంలో భోజ మహారాజు కనిపిస్తాడు. ఇంకా అచ్చతెలుగులో అనాల్సివస్తే ఒక తాపీ మేస్త్రీ చెమటసైతం తుడుచుకోకుండా పరమ దీక్షగా తనకు భవిష్యత్తనే రమ్యహర్మ్యాన్ని నిర్మిస్తూవుండటం కనిపిస్తుంది.

తన్మయుడౌతాడు. చేతులు జోడిస్తాడు.

భువిమీద, కలియుగంలో ఉండవలసిన వాడు కాదనుకుంటాడు.

జగన్నాథం అంతరంగం అతిచిన్నది.

అది అంతరిక్షయాత్రికుడి కోసం నిర్మించబడిన మందసం వంటిది. వేల మైళ్ళ వేగంతో పయనించి. లక్షల సంవత్సరాల ముందుకి వెళ్ళగలది.

జంతువుని చంపి, పచ్చిరక్త మాంసాలను చూస్తున్నప్పుడు కలిగే జుగుప్సని, పక్వంచేసి రససమ్మేళనంతో ఆరగించేటపుడు మానవుడు మర్చిపోవటం లేదా?

పాప పుణ్యాలిలాంటివేనని జగన్నాథం వాదం.

ఒక మనిషిని బాగు చెయ్యి.

ఆ మనిషి జీవితంలో వెలుగునింపు.

వాడి ఆనందంలో వాటా పుచ్చుకో.

వాటా ఎలాంటిదయినా సరే!

పుణ్యం చేసాక పాపం చేస్తే-చెల్లుకు చెల్లు! అయితేనేం? లాభంలేదు. నష్టం లేదు. రూపం లేనివాళ్ళలో మిగతావెన్నో ఉంటాయి!

ఇదంతా జగన్నాథమే!

జీవితంలో ఎన్ని ఉంటేనేం?

అందం ఉండాలి.

ఐశ్వర్యం ఉండాలి.

ఠీవి ఉండాలి. రాజసం కురవాలి.

దర్జా ఉండాలి. దర్పం పొంగాలి.

కోరికల రెక్కలకి అలుపు, అడ్డు ఉండకూడదు.

ఆనందం తేనెపట్టు.

ఆలస్యానికి, సంకోచానికి అందని తీపి తెట్టు.

కథలకేం ఉంటాయి.

లోకానికేం- మామూలేగా!

నమ్మకం...

మత్తుగా నిద్రపోతోంది, లేపటం ఎందుకు?

రవికాంతుల పలకరింపులా?

వాటికి వాడీ, వేడీ తప్ప భావమూ, భాషా ఏవీ?

రాజు...

నిజంగా జగన్నాథం భోజ మహారాజే!

—ఇదిమాత్రం అపర్ణ. ★★★


అందరు చదివి తీరవలసిన పుస్తకము

## సెక్సు విజ్ఞానాన్వేషణకు మొదటిమెట్టు

# వాత్స్యాయన కామసూత్రాలు

## ధనికొండ రచన

ఇందులో నాలుగుజాతుల స్త్రీవర్ణన, వేశ్యలు, వారి కౌశలం వశీకరణ మున్నగు శృంగార విషయములు, అతిసులభశైలిలో వ్రాయబడినవి. ఇంకా ఎన్నో తెలుసుకొనవలసిన విషయములు చదువరులు చదివితేనే తెలియగలవు. ముచ్చటయిన ముద్రణ. మూడురంగుల ముఖచిత్రము.

కొన్ని ఫుల్ పేజీ ముఖ్య చిత్రములుగల పుస్తకం వెల: రు. 10/-

పంపినవారికి పోస్టేజి ఉచితము ఇటువంటి గ్రంథము తెలుగులో వెలువడలేదు.

**బాలసరస్వతీ బుక్ డిపో.**

మద్రాసు-600001. ఫోన్: 29868